


# మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 సంచిక : 96 పేజీలు : 8 వెల : రూ.2/- ఆదివారం 03 మే 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## పవన్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ



**హైదరాబాద్,మన జనప్రగతి మే 02:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌కు సర్జరీ జరగడంతో ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని పవన్ కళ్యాణ్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సీఎం చంద్రబాబు, తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్యుల సలహాలను పాటించాలని కూడా చెప్పారు.తనను పలకరించడానికి వచ్చిన సిఎం చంద్రబాబుకు పవన్ కృతజ్ఞత తెలిపారు.

## అవును.. సముద్రపు దొంగలమే...

- ఇరాన్ నౌకల స్వాధీనంలో అమెరికన్ నేవీ పైరేట్స్ పాత్ర పోషిస్తుంది
- నౌకలలోని చమురంతా అమెరికాకే ఇది లాభసాటి వ్యాపారంలా ఉంది: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ఫ్లోరిడా,మన జనప్రగతి మే 02:** ఇరాన్ పోర్టుల దిగ్బంధానికి అమెరికా నౌకలు ఎంతకైనా తెగిస్తాయని ట్రంప్ తెలిపారు. అవును అవసరం అయితే తమ బలీయమైన యు ఎస్ నేవీ పైరెట్స్ పాత్ర పోషిస్తుందని తెలిపారు. అమెరికాలోని ఫ్లోరిడాలో శుక్రవారం రాత్రి తరువాత ఆయన ఓ ర్యాలీలో ఉత్సాహంతో ప్రసంగించారు. ఇరాన్‌పై బ్లాకేడ్ సాగుతోంది. ఇరాన్ చమురుతో కూడిన నౌక లు, ట్యాంకరును అమెరికా నౌకాదళాలు స్వాధీనం చేసుకున్న విషయాన్ని బహిరంగంగా ప్రకటించారు.ఈ పని చాలా ఘనంగా జరిగిందని చెప్పా రు. సముద్ర జలాల్లో ఆ నౌకలపైకి చేరుకున్నామని, వాటిని స్వాధీనం చే సుకున్నామని, అందులోని మిగతా2లో...

## పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

### సమాజంలో కొరవడుతున్న ప్రశాంతత

### ఆధ్యాత్మిక చింతనతోనే పరిష్కారం: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**నెల్లూరు,మన జనప్రగతి మే 02:**పాశ్చాత్య వ్యామోహం ఎక్కువై మనదేశంలో కూడా మార్పులు వస్తున్నాయని భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. రోజూ పత్రికల్లో వచ్చే వార్తలను చూస్తోంటే సిగ్గేస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఎక్కడ చూసినా నేరాలు, ఘోరాలు, అశాంతి కనిపిస్తోందని అన్నారు. ఈ క్రమంలో మనిషి ఆధ్యాత్మిక జీవనం అలవర్చుకోవాలన్నారు. శనివారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఆయన పర్యటించారు. శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర, విశ్వంభరుడు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిగతా2లో...



## ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 6వేల కోట్లు చెల్లింపు
- జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులను అందిస్తాం
- ఉద్యోగ సంఘాలతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మన జనప్రగతి మే 02:** వంద రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం రూ.6వేల కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నిధుల ఖర్చు ప్రాధాన్యతలు ఉద్యోగులే నిర్ణయిస్తారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం మరోమారు భరోసా ఇచ్చారు. ఈ మేరకు సంఘాల నాయకులతోశనివారం సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు హామీలు మిగతా2లో...

## రంగారెడ్డి జిల్లా నేతలతో కెటిఆర్ భేటీ

- సభ్యత్వ నమోదు తదితర అంశాలపై చర్చ



**హైదరాబాద్,మన జనప్రగతి మే 02:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలోఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు మిగతా2లో...


## ఎండాకాలంలో కోతలు ఉండకూడదు

- సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దు
- అధికారులకు మంత్రి గొట్టిపాటి సూచన



**అమరావతి,మన జనప్రగతి మే 02:** వేసవిలో ఎంత డిమాండ్ ఉన్నా విద్యుత్ కోతలు ఉండటానికి వీల్లేదని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు. అకాల వర్షాలు, అధిక వేడి వల్ల తాత్కాలిక కరెంట్ సమస్యలు తలెత్తినా వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. ఉత్పత్తి , సరఫరాలో ఎక్కడా లోటు రానీయవద్దన్నారు. శనివారం విద్యుత్ సీఎండీలతో మంత్రి గొట్టిపాటి టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అధికారికంగా లేదా అనధికారికంగా ఏపీలో మిగతా2లో...


## బిజెపి ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది మా పార్టీనే: మమతా



**కోల్‌కతా,మన జనప్రగతి మే 02:** పశ్చిమ బెంగాల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 200లకు పైగా సీట్లు గెలిచి, రాష్ట్రంలో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని సిఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ఎన్ని కుట్రలు చేసినా.. తమ పార్టీనే గెలుస్తుందని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేయడానికి తప్పుడు ఎగ్జిట్ పోల్స్‌ను సృష్టించారని ఆరోపించారు. 2021, 2024లోనూ బిజెపి ఇదే విధంగా చేసిందని.. ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీని ఉపయోగిస్తున్నారని అన్నారు. వర్చువల్‌గా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. మమత ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారాలు, పోలింగ్ సమయంలో పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో బెంగాల్‌లో మోహరించిన కేంద్ర బలగాలు టిఎంసి కార్యకర్తలతో క్రూరంగా ప్రవర్తించారని.. ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. మే 4న జరిగే ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి ఆ రోజున అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు, పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని లెక్కింపు కేంద్రాల్లో 24 గంటలు నిఘా పెట్టాలన్నారు.

## సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

- అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోరాటం
- ప్రజలకు విద్య, వైద్యం కోసం ప్రత్యేక దృష్టి
- ప్రతి అంశంపైనా స్పష్టమైన విధానంతో సాగుతాం
- మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కవిత



**హైదరాబాద్,మన జనప్రగతి మే 02:** తెలంగాణ రక్షణసేన ఐదు అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుందని కల్వకుంట్ల కవిత అన్నారు. పాంచజన్యం పూరించామని, ఇక విజయపథంలోకి దూసుకు పోతామని అన్నారు. సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా పోరాటం చేస్తామని అన్నారు. ఎంత పెద్ద ఆరోగ్య సమస్య వచ్చినా.. పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కవిత మాట్లాడారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజులతరబడి పడిగాపులు కాస్తున్నారు. ధాన్యం కుప్పల పైనే ప్రాణాలు విడుస్తున్నారు.ప్రభుత్వాలు ఇస్తున్న హామీల వల్ల ఉపాధి అంటే హాస్యాస్పదమైంది. మేం చెప్పే ఉపాధి కల్పన అంటే.. ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు. మిగతా2లో...



## సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

- వేధింపులకు గురిచేయడం సరికాదు
- ఆర్టీసీ అధికారులకు మంత్రి పొన్నం హితవు

**హైదరాబాద్,మన జనప్రగతి మే 02:** కిందిస్థాయి ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా మిగతా2లో...

# పాశ్చాత్య ప్రభావంతో మనదేశంలోనూ మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సురేశ్ రెడ్డి, దీపావెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ఉల్లాసాన్ని, ఆనందాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానిం చారు. తల్లి దండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయిం చట్లేదని.. మొబైల్, టీవీలకు మాత్రమే సమయాన్ని కేటాయిం చడం సరికాదని పేర్కొన్నారు. తిరుమల వేంకటేశ్వర స్వామిని ఏడాదిలో ఒక్కసారి మాత్రమే దర్శించుకోవాలని తాను నిర్ణయం తీసుకున్నానని చెప్పుకొచ్చారు. సమాజం గతితప్పినప్పుడే వారిని సరైన మార్గంలో పెట్టేందుకు దివ్య స్వరూపులైన యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి, పుట్టపర్తి సాయిబాబా, షిర్డీ సాయిబాబా లాంటి అవధూతలు భూమిపైకి వచ్చారని ప్రస్తావించారు. ఏదైనా పని చేయాలంటే మనసులో, కుటుంబంలో, గ్రామంలో, రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో కూడా శాంతి ఉండాలని సూచించారు. ఏపీ విద్యశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరు చాలా బాగుందని ప్రశంసించారు. ఈ ఏడాది పదోతరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు తీసుకువచ్చారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పాయ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో నాలుగుసార్లు కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతి పదవులు స్వీకరించానని ప్రస్తావించారు. తన కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌లతో... వారి వ్యాపారాల్లో తాను కలగజేసుకోనని, తన రాజకీయాల్లోకి వారు రావొద్దనే గౌరవ ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని వెంకయ్య సూచించారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. పీఆర్సీపై తక్షణమే రిపోర్టు అందించాలని అధికారుల కమిటీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రిపోర్టు ఆధారంగా పీఆర్సీపై నిర్ణయం తీసుకుంటామని రేవంత్ భరోసా ఇచ్చారు. జూన్ 1లోగా ఆరోగ్య భద్రతా కార్డులనూ ఉద్యోగులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ రెండు నెలలకోసారి గుర్తింపు సంఘాలు సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి రిపోర్టు అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పని చేశారని ప్రశంసించారు. వారి సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నామని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీకునే జీతాలు అందేలా చర్యలు చేపట్టినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించామన్నారు. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం చేసినట్లు చెప్పుకొచ్చారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలనూ ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతా కార్డుల ప్రతిపాదనపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్లు ఆయన చెప్పుకొచ్చారు. 'ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత మాది' అంటూ సీఎం భరోసా కల్పించారు.

# సర్వోదయ తెలంగాణ కోసం పాంచజన్యం పూరించాం

(మొదటి పేజీ తరువాయి)

యువత, మహిళలు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. యువత, మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రభుత్వాలు భర్తీ చేయని బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తాం అని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం.. వచ్చామని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. . అన్ని అడ్డంకులను అధిగమించి తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ వేదికను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20 ఏళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థ అలాగే కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుందని, సర్వోదయ తెలంగాణ లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్య అంశాలను తీసుకున్నట్లు కవిత తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షంగా ఉన్నా, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చినా ప్రధాన ఫోకస్‌గా ఉంటాయని చెప్పారు. ప్రజల ఆదాయంలో 60 శాతం విద్య, వైద్యం కోసమే ఖర్చువుతోందని.. దీని వల్ల సేవింగ్స్ సాధ్యం కావడం లేదని తెలిపారు. ప్రభుత్వం ఉచిత విద్య ఇస్తున్నా 75 శాతం మంది ప్రైవేటు సంస్థల్లో చదువుతున్నారని, వారందరికీ కూడా ఉచిత విద్య అందించేందుకు అన్ని లెక్కలు వేసినట్లు తెలిపారు. వైద్యం విషయంలో క్యాన్సర్ వంటి వ్యాధులతో చికిత్సకు డబ్బుల్లేక చనిపోతున్న పరిస్థితి ఉందని కవిత అన్నారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని లక్షలు ఖర్చైనా ప్రజల వైద్యం కోసం తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం వెనుకడుగు వేయదని హామీ ఇచ్చారు. రైతన్నలకు ఆత్మగౌరవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కవిత అన్నారు. ప్రస్తుతం కల్లాల దగ్గరే వడ్లు పడి ఉండటం, కొనుగోలు కేంద్రాలు తెరవాలని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. రైస్ ఎగుమతి చేసే అవకాశాలున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓ రైతు మక్కల కొనుగోలు కేంద్రంలోనే మరణించిన సంఘటనను ప్రస్తావించిన కవిత.. రైతు ప్రాణానికి విలువ లేకపోవడం బాధాకరమన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో తాము చాలా సీరియస్‌గా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్‌గా మారిందని.. యువత అవసరాలను ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని కవిత విమర్శించారు. 18-25 ఏళ్ల జెన్ జీ యువతను నమ్ముతున్నట్లు చెప్పారు. మంచి ఆలోచనలతో వచ్చే 25-45 ఏళ్ల వారికి రూ.2 లక్షల నుంచి రూ.20 కోట్ల వరకు రుణాలు ఇచ్చి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. యువత ఉద్యోగాలు వెతకకుండా ఉద్యోగాలు ఇచ్చేలా తయారవ్వాలని.. గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు తెలంగాణ నుంచి రావాలని ఆకాంక్షించారు. సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్‌లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. అగ్రవర్ణాల్లోని పేదలు, దివ్యాంగులు, మాజీ మావోయిస్టులు, మాజీ సైనికులు, అందరికీ ఇళ్లు కట్టించడం సామాజిక న్యాయమేనని కవిత వివరించారు. అమ్మలా పాలన చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, తమ పాలన అలాంటిదే అని కవిత పేర్కొన్నారు. ఇకపోతే తండ్రిగా కెసిఆర్‌ను విమర్శించలేదని, బిఆర్ఎస్ అధ్యక్షుడిపైనే విమర్శలు చేశామన్నారు. తాతు తలపెట్టిన ఐదు అంశాలపై పెద్ద కసరత్తు చేశామని, తమవద్ద ప్రణాళిక ఉందని అన్నారు.

# సింగపూర్‌లో విద్యావిధానం అమలు


- పర్యటనకు 37మంది టీచర్ల ఎంపిక
- 4 నుంచి 9 వరకు పర్యటించనున్న బృందం

**అమరావతి,మన జనప్రగతి మే 02:**ఏపీలోని ఉత్తమ ఉపాధ్యాయులను అంతర్జాతీయ స్థాయి విద్యా వ్యవస్థలను అధ్యయనం చేయించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఏపీ ఉపాధ్యాయుల బృందం.. సింగపూర్‌కు వెళ్లనుంది. ఈ నెల 4 నుంచి 9 వరకు సింగపూర్‌లో ఈ బృందం పర్యటించనుంది. సింగపూర్ పర్యటనకు ఏపీలో 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులతో బృందాన్ని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

సింగపూర్‌లో అత్యాధునిక విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, పాఠశాలల్లో అమలవుతున్న వినూత్న ప్రయోగాలు, విద్యార్థుల అభివృద్ధి వ్యవస్థలను ఉపాధ్యాయులు సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. ఇప్పటికే ఈ బృందం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరింది. అక్కడి నుంచి సింగపూర్‌కు విమానం ద్వారా ప్రయాణించనున్నారు. మిగిలిన ఉత్తమ ఉపాధ్యాయులను అధ్యయనం కోసం త్వరలో ఫిన్లాండ్‌కు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాథమిక విద్యలో ప్రపంచానికే ఫిన్లాండ్ ఆదర్శంగా నిలిచింది. ఈ రెండు దేశాల అనుభవాలను వినియోగించి ఏపీలో విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలనేది ప్రభుత్వ ఆలోచన.

# కోడెల శివప్రసాద్ జయంతి

- నివాళి అర్పించిన చంద్రబాబు, లోకేశ్



**అమరావతి,మన జనప్రగతి మే 02:** టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కోడెల శివప్రసాద రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ... పేదలకు రూపాయి వైద్యుడిగా కోడెల సేవలందించారని గుర్తు చేశారు. సంఘ విద్రోహ శక్తులు, ఫ్యాక్షనిస్టులకు ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారన్నారు. పల్నాడు అభివృద్ధికి కృషి చేసిన దూరదృష్టి ఉన్న నాయకుడు కోడెల శివప్రసాదరావు అంటూ సీఎం చంద్రబాబు కొనియాడారు. 'తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కొడాలి శివప్రసాద్ రావు జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. 'రూపాయి డాక్టర్'గా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముఖ్యంగా పల్నాడు అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారు. నూతన ఆంధ్రప్రదేశ్‌కు మొదటి స్పీకర్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. పల్నాడు టైగర్‌గా ప్రసిద్ధి చెందిన కొడాలి శివప్రసాద్ రావు జయంతి సందర్భంగా పార్టీకి, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకుందామని మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# విజయవాడ నుంచే హజ్ ఏర్పాట్లు

**- మంత్రి ఫరూక్ వెల్లడి**



**నెల్లూరు,మన జనప్రగతి మే 02:** వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ముస్లింలందరూ విజయవాడ నుంచే హజ్ యాత్రకు వెళ్లేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం' అని మంత్రి ఎండీ ఫరూఖ్ అన్నారు. విజయవాడ నుంచి 335 మంది హజ్ యాత్రకు బయలుదేరారు. యాత్రికులకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింల సంక్షేమం, వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి ఫరూక్ అన్నారు. దేవాదాయ శాఖ కంటే ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్‌బోర్డుకు భారీగా ఆస్తులున్నాయి. కానీ.. గత ప్రభుత్వాల హయాంలో అవన్నీ నిర్వీర్యమయ్యాయి. అయితే.. ప్రస్తుత వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ముస్లింల అభివృద్ధికి విశేషమైన కృషి జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎండీ ఫరూఖ్ మాట్లాడుతూ.. 'పేద మహిళలు, యువత కోసం ప్రత్యేకంగా కంప్యూటర్ సెంటర్లు, టైలరింగ్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించాం. వీటి ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. నెల్లూరులో ముస్లిం పిల్లల కోసం ప్రత్యేకంగా కార్పొరేట్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేస్తున్నాం. డీఎస్సీ పరీక్షల్లో 11 శాతం మంది ముస్లిం యువత ఉద్యోగాలు సాధించారు. మంత్రి లోకేశ్ చొరవతో ఇంటర్మీడియట్ స్థాయిలోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగింది. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన 500 మంది పేద ముస్లిం విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక రెసిడెన్షియల్ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. వారి ఖర్చులను వక్ఫ్‌బోర్డే పూర్తిగా భరించనుంది.

# అవును.. సముద్రపు దొంగలమే...

(మొదటి పేజీ తరువాయి)

చమురును తీసుకున్నామని, ఇదంతా కూడా చాలా లాభసాటి వ్యాపారవ్యవహారం అన్పిస్తోందని ర్యాలీలో తెలిపారు. అమెరికా నౌకాదళాలు ఇప్పుడు ఏకంగా సముద్ర జలాల్లో సాయుధ దోపిడీలకు దిగుతున్నాయని ఇరాన్ మండిపడింది. ఇరాన్ ముడిచమురును తీసుకువస్తున్న రెండు ట్యాంకర్లను అమెరికా నౌకలు అటకాయించడంపై ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రంగారెడ్డి జిల్లా నేతలతో కెటిఆర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా ఈ భేటీలో చర్చించారు. స్థానిక సంస్థల (పంచాయతీ, మున్సిపల్) ఎన్నికల్లో మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలను కేటీఆర్ అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

# ఎండాకాలంలో కోతలు ఉండకూడదు

(మొదటి పేజీ తరువాయి)


ఎక్కడా కరెంట్ కోతలు ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలు తలెత్తి విద్యుత్ కోతలు విధించాల్సి వస్తే ప్రజలకు ఆ సమాచారం చెప్పటంతో పాటు వెంటనే సమస్య పరిష్కరించేలా చూడాలని మంత్రి దిశానిర్దేశర చేశారు. వేసవి డిమాండ్‌కు తగ్గట్లుగా సరిపడా కరెంట్ అందుబాటులో ఉన్నా అక్కడక్కడా ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి ఆరా తీశారు. అధిక ఉష్ణోగ్రతలతో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవటం, అకాల వర్షాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని అధికారులు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది అందుబాటులో ఉంటూ పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

# సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ఎలాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్‌లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని.. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు. ప్రతి రెండో మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని.. డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్లు.. గ్రామ సర్పంచ్ నుంచి మొదలు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. 'ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుంచి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. ఆర్టీసీ సమ్మెలో కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లను కెటిఆర్, హరీష్ బెదిరిస్తున్నారు



**హైదరాబాద్,మన జనప్రగతి మే 02:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి టి. హరీష్ రావు రాష్ట్రంలోని కొంత మంది కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. టిఆర్ఎస్ వ్యవస్థాపిక అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా? అని వారు శనివారం విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. బావా బావమరిది పోటీ పడి మరీ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని వారు విమర్శించారు. హరీష్ రావు బ్లాక్‌మెయిల్ రావుగా మారుతున్నారని వారు విమర్శించారు.నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. పదేళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనేందుకు ముందుకు రాలేదని వారు చెప్పారు. హ్యామ్ రోడ్ల కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి హరీష్ రావు బెదిరిస్తున్నారని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల టెండర్ల పైన ఇంకా నిర్ణయం తీసుకోలేదని వారు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే, ప్రతిపక్షంలో కూడా సంపాదించాలన్నదే వాళ్ల ఆలోచన అని, సంపాదనే వాళ్ల పరమావధి అని వారు విమర్శించారు. హరీష్ రావుకు ధైర్యం ఉంటే తమతో చర్చకు రావాలని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు.

# కౌంటింగ్‌కు కేంద్ర ఉద్యోగుల తరలింపు సబబే



**న్యూఢిల్లీ,మన జనప్రగతి మే 02:**పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల కౌంటింగ్ సిబ్బందిగా కేంద్ర ఉద్యోగుల తరలింపు విషయంలో ఆదేశాలకు సుప్రీంకోర్టు శనివారం నిరాకరించింది. ఎన్నికల సంఘం ఇటీవలి సర్క్యులర్‌ను సమర్థించింది. కౌంటింగ్‌కు కేంద్ర ఉద్యోగాల తరలింపును సవాలు చేస్తూ బెంగాల్‌లోని అధికార పక్షం టిఎంసి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నెల 4వ తేదీనే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అయితే కౌంటింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున కేంద్ర ఉద్యోగులను విధులలో ఉంచడం వల్ల అధికార బిజెపికి మేలు జరిగే అవకాశం ఉందని, వెంటనే వారిని అక్కడి నుంచి తప్పించాలని టిఎంసి కోరింది.ఈ పిటిషన్‌పై న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, జాయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ విషయం పూర్తిగా ఎన్నికల సంఘం విధులు , బాధ్యతల పరిధిలోకి వస్తుందని , ఇది చట్టం నిబంధనలకు విరుద్ధం ఏమీ కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల విధులతో పాటు కౌంటింగ్ ప్రక్రియ దశలో కూడాకేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగలతో కూడిన బృందాలు ఉంటాయని ఎన్నికల సంఘం ఈ నెల 13న సర్క్యులర్ వెలువరించింది. ఇది పూర్తిగా చట్టబద్ధం అని సుప్రీంకోర్టు సమర్థించింది.

మన
జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక

03 -05-2026

# మే 12న తిరుమలలో హనుమజ్జయంతి వేడుకలు

- తిరుమలలో వైభవంగా నిర్వహణకు టీటీడీ సిద్ధం
- భక్తుల కోసం ప్రత్యేక పూజలు, ఉచిత రవాణా సౌకర్యం



**తిరుమల మన జనప్రగతి మే 02:-** ప్రతి సంవత్సరం వైశాఖ మాసం బహుళ దశమి సందర్భంగా తిరుమల క్షేత్రంలో ఘనంగా నిర్వహించే హనుమజ్జయంతి వేడుకలను ఈ ఏడాది మే 12న టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహించనుంది. శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్న శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి, కాలినడక మార్గంలోని ఏడవ మైలు వద్ద ఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు జరగనున్నాయి.అలాగే తిరుమలలోని జాపాలి తీర్థంలో కూడా హనుమజ్జయంతి ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా టీటీడీ తరపున శ్రీ జపాలి హనుమాన్‌కు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. మొదటి ఘాట్ రోడ్డులోని ఏడవ మైలు వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహానికి సాయంత్రం 3 గంటలకు ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తుల సౌకర్యార్థం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తిరుమలఏడవ మైలు మధ్య ఉచిత రవాణా సౌకర్యాన్ని టీటీడీ ఏర్పాటు చేయనుంది.

# ప్రజల చెంతకు పాలన - సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.!




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 02:-**ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు "ప్రజా దర్బార్" నిర్వహించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల ముంగిటకే అభివృద్ధిని, సంక్షేమాన్ని తీసుకెళ్లడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, ప్రధానంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, సాగునీరు అలాగే స్థానిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన విన్నపాలు అందాయని, ప్రజల సమస్యలను నేరుగా విని, వినతులు స్వీకరించి అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన ఎమ్మెల్యే.అర్హత ఉండి ఏ ఒక్కరూ ప్రభుత్వ ఫలాలకు దూరం కాకూడదన్నదే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ పాలనను ప్రజల్లోకి మరింత వేగంగా తీసుకెళ్లాలని నాయకులకు దిశానిర్దేశం చేయడం జరిగిందని, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తియార్,తెదేపా కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు కమాల్ బాషా,జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# పని మనిషి చేతివాటాన్ని ఛేదించిన పోలీసులు

- 15 తులాల బంగారు ఆభరణాలు,30 తులాల వెండి వస్తువులు రికవరీ.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 02:-**ఇంట్లో పని చేస్తున్న పనిమనిషి ఇంటి యజమానులు కళ్ళు కప్పి దొంగలించిన బంగారు, వెండి ఆభరణాల కేసును నాలుగో పట్టణ పోలీసులు ఛేదించారు. కేసుకు సంబంధించిన వివరాలను నాలుగో పట్టణ సిఐ విక్రమసింహ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్య దేవాలయం వద్ద గల వివేక్ నగర్లో నివాసం ఉంటున్న కృష్ణమూర్తి, నాగేంద్ర నివాసంలో ఏప్రిల్ నెల 21వ తేదీ నుండి 27 వ తేదీ మధ్యలో వారి ఇంటిలోని సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు మరియు 30 తులాల వెండి వస్తువులు కనిపించడం లేదని, ఇంటికి తరుచుగా వచ్చే పనిమనిషి గాని, లేదా కూరగాయలు తీసుకొచ్చి ఇచ్చే వ్యక్తి గాని ఇందుకు కారణం అయి ఉండొచ్చు అని అనుమానం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 4 వ పట్టణ పోలీవ్ స్టేషన్ సీఐ విక్రమ్ సింహ కేసు నమోదు చేశారు.ఈ దర్యాప్తులో భాగంగా అనుమానితులైన ఇద్దరినీ విచారించి అందులో దొంగతనానికి పాల్పడినది వన్ టౌన్ ఏరియాలో నివాసం ఉంటు ఫిర్యాది ఇంట్లో గత 3 నెలలుగా ఇంటి పని చేస్తున్న పనిమనిషి పర్వీన్ గా గుర్తించి, ఈ రోజున సదరు పనిమనిషిని వారి ఇంటి వద్దనే అరెస్టు చేసి, విచారించి, ఆమె ఇంటిలో దొంగలించబడి దాచుకున్న 15 తులాల బంగారు ఆభరణాలు, మరియు 30 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని సీఐ విక్రమ్ సింహ తెలిపారు. కేసు చేయించడంలో చురుకుగా పని చేసి, రికవరీకి సహకరించిన పీసీ మురళి, హెచ్.సి జీనస్, పీసీ సుబ్బారాయడు లను మరియు ఎస్ఐ గోపినాథ్, ఎస్ఐ చంద్ర శేఖర్ లను కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన ఆధ్యాత్మికవేత్త పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు



**చెన్నూరు మన జనప్రగతి మే 02:-**చెన్నూరు మండలం శివాల్ పల్లి జింకల వంకలో శనివారం ఉపాధి పనులు చేపడుతున్న ఉపాధి కూలీలకు శివాల పల్లి జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి( ఉరుకుంద ఈరన్న స్వామి) ఆలయం వ్యవస్థాపకులు,ఆధ్యాత్మికవేత్త,పొట్టి పాటి ప్రతాపరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు మజ్జిగ పంపిణీ చేశారు. శివాలపల్లి. దళితవాడ. గోపవరం గ్రామానికి చెందిన వందమంది ఉపాధి కూలీలు జింకల వంకలో ఉపాధి పనులు చేస్తున్నారు. ఎండ వేడిమి తో పనులు చేస్తున్న కూలీలను చూసి ప్రతాపరెడ్డి మనసు చెలించిపోయింది. కూలీలకు సేద తీర్చేందుకు వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదంతో శనివారం ఉపాధి పనులు చేస్తున్న మజ్జిగ పంపిణీ చేశారు. ప్రతాప్ రెడ్డి మజ్జిగ పంపిణీ చేయడంతో ఉపాధి కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆశీర్వాదం ఆయన కటాక్షం వల్ల ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

# ముమ్మరంగా ఆపరేషన్ "వజ్రప్రహార్"

**కర్నూలు నగరంలో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్**

**గంజాయి,మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం**

**సరైన పత్రాలు లేని 10 వాహనాలు స్వాధీనం**






**కర్నూలు బ్యూరో మన జనప్రగతి మే 02:-** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో జిల్లాలో మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. శనివారం కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని జోహరాపురం,ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ ప్రాంతాల్లో పోలీసు బృందాలు తనిఖీలు చేపట్టారు. గతంలో గంజాయి మరియు ఇతర నేరాలలో పట్టుబడిన నిందితుల ఇళ్లు, అద్దె ఇళు,, మరియు ఖాళీగా ఉన్న భవనాల్లో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా 10 మంది రౌడీ షీటర్లను, ఇద్దరు సస్పెక్ట్ షీటర్లను విచారించారు.సరైనా పత్రాలు లేని 10 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు.గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని,కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు,సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేయించారు.సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు.మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు.ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ ఆపరేషన్‌లో కర్నూలు ఇన్-ఛార్జ్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, వన్ టౌన్ సీఐ మారుతీ శంకర్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య,కర్నూలు ఫోర్త్ టౌన్ సీఐ విక్రమ సింహా,ఎస్ఐలతో పాటు ఈగల్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ ఎలిషా,ఈగల్ టీం సభ్యులు,50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా "వజ్రప్రహార్"లో భాగంగా మహా చుట్టుముట్టి తనిఖీలు

**మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు**

**దేవనకొండ మండలంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన పోలీసులు**

**అనుమానితులపై కఠిన నిఘా..పత్రాలు లేని వాహనాల స్వాధీనం**

**డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజల సహకారం కోరిన అధికారులు**



**దేవనకొండ మన జనప్రగతి మే 02:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణ లక్ష్యంగా చేపట్టిన "వజ్రప్రహార్" ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహా చుట్టుముట్టి తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు అన్ని జిల్లాలలో విస్తృతంగా చేపట్టబడ్డాయి.కర్నూలు జిల్లాలోని దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో పత్తికొండ ఉపవిభాగం పరిధిలో ఉపాధికారి బి. వెంకట రామయ్య ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.గుర్తించిన ముఖ్య ప్రాంతాలలో సిబ్బంది విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.ముఖ్యంగా అనుమానాస్పద ప్రాంతాలు, అద్దె ఇళ్లు, చిన్న వసతి గృహాలు, ఖాళీ భవనాలు, బస్ నిలయాలు తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 52 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీలలో భాగంగా 58 మంది వ్యక్తులను పరిశీలించగా, 46 వాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 10 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అదేవిధంగా ఒక బైండ్ ఓవర్ కేసు నమోదు చేశారు.రౌడీ షీట్లు, అనుమానిత జాబితాలో ఉన్న వ్యక్తులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో మెలగాలని సూచనలు ఇచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక,చట్టపరమైన నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు తమ పరిసరాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పోలీసులు, ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి

**భారతీయ జనతా పార్టీ డిమాండ్**

**పత్తికొండ మండలంలో వినతిపత్రం సమర్పించిన నాయకులు**

**తక్కువ జీతాలు,పెండింగ్ బకాయిలతో కార్మికుల ఆవేదన**

**కనీస వేతనాలు,భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్**



**పత్తికొండ మన జనప్రగతి మే 02:-** పత్తికొండ మండలంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్మికుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల అధ్యక్షుడు కరణం నరేష్ నాయకత్వంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వారు చేసే పనికి సరిపడని వేతనాలు ఉండటంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తక్కువ జీతాలు, సమయానికి చెల్లింపులు లేకపోవడం, పెండింగ్ బకాయిల సమస్యలు కార్మికులను మరింత కష్టాల్లోకి నెట్టుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి నెల నిర్దిష్ట తేదీలో జీతాలు చెల్లించే విధానం తీసుకురావాలని కోరారు.అలాగే కార్మికులకు భద్రత కల్పించే విధంగా భవిష్యనిధి, ఉద్యోగ భీమా వంటి సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు.సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వర పరిష్కారం కావాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**ఆర్థికాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం**

**పక్షపాతం,జాప్యం లేకుండా విచారణ: ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**




**అన్నమయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 02:-** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం మదనపల్లి కలెక్టరేట్‌లో డివిఎంసీ సమావేశం నిర్వహించగా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తదితరులు పాల్గొన్నారు.పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి కేసుల్లో జాప్యం లేకుండా న్యాయం అందించాలన్నారు. సంఘటన వెంటనే కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ అనంతరం బాధితులకు పరిహారం అందించాలని సూచించారు.2025 సెప్టెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు నమోదైన 14 కేసులు విచారణలో ఉన్నాయని, వాటిని వేగంగా పరిష్కరించాలని తెలిపారు. చార్జిషీట్లు సమయానికి దాఖలు చేసి కేసులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు.మండల స్థాయిలో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, కుల ధృవీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలని సూచించారు.స్పీడ్ కేసుల్లో త్వరితగతిన తీర్పులు రావడానికి శాఖలు సమన్వయం అవసరమన్నారు. **ఎస్సీ,ఎస్టీల ఆర్థికాభివృద్ధిపై దృష్టి.**ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థికాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాల పశువుల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మహిళా సంఘాలకు రుణాలు అందిస్తామని తెలిపారు. **పక్షపాతం లేకుండా విచారణ:ఎస్పీ** ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ఎలాంటి పక్షపాతం, జాప్యం ఉండదని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.డివిఎంసీ సభ్యుల సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. స్మశానవాటికల ఏర్పాటు అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాస్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, డీఎస్పీలు, డివిఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామిరెడ్డి వారి వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరైన వేమిరెడ్డి



**నెల్లూరు మన జనప్రగతి మే 02:-** ప్రముఖ వ్యాపారవేత్త కామిరెడ్డి రాజారెడ్డి సోదరుడు కామిరెడ్డి విజయ సారధి రెడ్డి, శారద దంపతుల కుమార్తె సాహితీ భువన రెడ్డి, శనత్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలకు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. నగరంలోని అన్నమయ్య సర్కిల్ నందు గల పీవీకే కళ్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకల్లో వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులు నిండు నూరేళు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతోపాటు నగర ప్రముఖులు పాల్గొన్నారు

## కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం


### - సుగవాసి ప్రసాద్ బాబుతో టిడిపి నేతల భేటీ




**సిద్దవటం మన జనప్రగతి మే 02:-** భాకరాపేట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు మాజీ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు శనివారం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి కడితం రామమోహన్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి శ్రేణులన్నీ అండగా నిలవాలని ఈ సందర్భంగా సుగవాసి పిలుపునిచ్చారు. అలాగే, రాజంపేట నియోజకవర్గంలోని సమస్యలను, ముఖ్యంగా సిద్దవటం మండల అభివృద్ధి అంశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని నేతలు కోరారు. మాధవరం టిడిపి యూనిట్ ఇంచార్జి గూండ్ల నాగేంద్ర బాబు, సిద్దవటం నేత పుత్తా శివానంద తదితరులు పాల్గొన్నారు.

## పూర్తికాని రోడ్డుతో వాహనదారుల అవస్థలు..!

- ఇనగలూరు - అగడూరు రహదారి పనులు మధ్యలో నిలిచివేత
- కంకర రాళ్లతో ప్రమాదాలు..దుమ్ముతో ప్రజల ఇబ్బందులు



**తొండూరు మన జనప్రగతి మే 02:-** తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు నుండి అగడూరు వెళ్లే రహదారి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ప్రారంభమైన ఈ రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే ఆపివేసి, రోడ్డుపై కంకర పరచి వదిలేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వాహనాల రాకపోకలతో కంకర రాళ్లు చెల్లాచెదురుగా ఎగిరిపడుతూ, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కార్లు, ఆటోలు నడిపేవారూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్యాలెన్స్ కోల్పోయి కిందపడే ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. "రోడ్డు వేస్తున్నారని ఆనందపడ్డాం. కానీ కంకర పోసి నెలరోజులు అయినా తారు వేయలేదు. దుమ్ము ధూళితో ఇళ్లలో ఉండలేకపోతున్నాం. పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని ఇనగలూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గంగమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఇంచార్జి కమిషనర్ శారదా దేవి




**తిరుపతి మన జనప్రగతి మే 02:-** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి, ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్, అధికారులతో కలసి శనివారం ఉదయం పరిశీలించారు. ఆలయంలోపల, పరిసర ప్రాంతాల్లోను, మార్కెట్ లో పొంగళ్ళు పెట్టె ప్రాంతాల్లో చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి శుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ కు సూచించారు. భక్తులకు వాహనాల వలన ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బయో మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి కల్పించాలని అధికారులను ఆదేశించారు. జంతుబలులు జరిగే ప్రాంతంలో శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బంది కలిగించే దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. సిసి కెమెరాలు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, అలయ ఈ.ఓ.జయకుమార్, డి.ఈ. రాజు, ఏసీపి లు పార్వతి ప్రియ, మూర్తి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

## నందలూరు మండలంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి క్షేత్రస్థాయి పర్యటన

### లేపాకు చెరువు,మర్రిపల్లి ఫీడర్ ఛానల్ కాలువ పనులను పరిశీలించారు



**కడప రూరల్ మన జనప్రగతి మే 02:-** జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి,రాజంపేట సబ్ కలెక్టర్ భావనతో కలసి నందలూరు మండలంలోని చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మర్రిపల్లి గ్రామంలోని ఫీడర్ ఛానల్ కాలువ పనులను పరిశీలించి, సాగునీరు సజావుగా అందేలా కాలువల నిర్వహణ ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లేపాక చెరువును సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం,ఆయకట్టు తదితర అంశాలపై సమీక్ష చేసి, చెరువుల పునరుద్ధరణ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జల సంరక్షణ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఆది శేషారెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్ సమీ, ఇతర అధికారులు పాల్గొన్నారు

## మాధవరం చేనేత క్లస్టర్‌కు జిల్లా కలెక్టర్ సందర్శన

- నేత కార్మికుల సమస్యలపై వినతులు స్వీకరణ
- ఫ్యాషన్ డిజైన్ల శిక్షణకు హామీ..ఎగుమతులకు అవకాశాలపై చర్చ
- డైయింగ్ హౌస్ మరమ్మతులు,కొత్త భవనాల నిర్మాణంపై ఆదేశాలు
- క్లస్టర్ అభివృద్ధికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు సూచన



**సిద్ధవటం మన జనప్రగతి మే 02:-** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ యస్.కె.ఆర్ నగర్‌లోని చేనేత క్లస్టర్ భవనాన్ని శనివారం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సందర్శించారు.ఈ సందర్భంగా నేత కార్మికుల సమస్యలను తెలుసుకుని వారి వినతిపత్రాలను స్వీకరించారు.క్లస్టర్‌లో ఫ్యాషన్ డిజైన్లు ఎలా రూపొందిస్తారనే విషయంపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఒరిజినల్ మగ్గాలపై తయారయ్యే వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేసే అవకాశాలపై చర్చించారు.అవసరమైన యంత్రాలను సమకూర్చి రెండు నెలల్లో ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం డైయింగ్ హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్, మరమ్మతుల కోసం తక్షణమే ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. డైయింగ్ హౌస్ వెనుక ఖాళీ స్థలంలో కొత్త భవననిర్మాణం,మగ్గాల యంత్రాల ఏర్పాటు కోసం అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు.చేనేత క్లస్టర్ అభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నిబంధనలు రూపొందించాలని పేర్కొన్నారు. క్లస్టర్ స్థలానికి సరిహద్దులు ఏర్పాటు చేయాలని నేత కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అలాగే మాధవరం హ్యాండ్‌లూమ్ పార్క్ ఏర్పాటు, చేనేత కాలనీలోకి బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని కోరారు.కొత్త మాధవరం ప్రాథమిక వైద్యశాల సమీపంలోని ప్రభుత్వ స్థలంలో చేనేత క్లస్టర్‌కు సంబంధించి సేల్స్ భవనం నిర్మించి వ్యాపారాలను విస్తరించితే నేతన్నల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడి పిచ్చేశ్వరావు, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ రాజారత్నం, ఏడీవోలు రవి ప్రకాష్ రెడ్డి, శేషగిరి రావు, మండల ప్రత్యేక అధికారి జయసింహ, తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు, ఆర్ఐ ప్రసాద్, క్లస్టర్ గుత్తేదారు శ్రీకాంత్, చేనేత సొసైటీ అధ్యక్షుడు శ్రీరామదాసు వెంకట్, చైర్మన్ గంజి సుబ్బరాయుడు, మాజీ సర్పంచ్ అవ్వారు జానకి రామయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మునగపాటి సుబ్బరాయుడు, వీఆర్వోలు శివశంకర్, కేశవులు, సామ శ్రీనివాసులు, మామిళ్ళ శ్రీహరి, బోడిచెర్ల శ్రీనివాసులు, జయరామయ్య, పుత్తా రవి, జొన్నాదుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## జనగణనలో సమాచారాన్ని పక్కాగా నమోదు చేయండి

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



**తిరుపతి మన జనప్రగతి మే 02:-** జనగణన 2027 భాగంగా సేకరించే సమాచారం పక్కాగా ఉండేలా చూడాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులు, సిబ్బందికి సూచించారు. జనన గణన 2027 లో బాగంగా ఇంటింటి నుండి సమాచారాన్ని సేకరించే విధానాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఆప్ ద్వారా ఏయే వివరాలను ఎలా నమోదు చేస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనన గణన ను పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలుపారు. జననగనణ చేసేందుకు 625 మంది ఎన్యుమరేటర్లు, 71 మంది సూపర్ వైజర్లు, 21 మంది ఫీల్డ్ ట్రైనర్లు ఉన్నారని తెలిపారు. వారందరూ ఈ నెల 1 నుండి 30 వ తేదీ వరకు నగరంలోని ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తారని తెలిపారు. ఈ జననగణన లో ఎక్కడా పొరపాట్లు జరగకుండా అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి మధుసూదన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నరేష్, మోహన్, తదితరులు ఉన్నారు.

## అవినీతి నిర్మూలన కోసం జిల్లా కలెక్టర్‌లు గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలి: డా. పోతుల నాగరాజు



**అనంతపురం మన జనప్రగతి మే 02:-** రాష్ట్రములో ప్రభుత్వ శాఖ లలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి అని పత్రిక లలో, ఛానల్ లలో ప్రతి రోజు వస్తున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు అని అన్నారు ఈ విధమైన అవినీతి అక్రమాలు జరుగుతుంటే ప్రజల పరిస్థితి చాలా దయనీయంగా తయారు అవుతుంది. ప్రజలకు నిజాయితీ గా సేవలు అందించ వలసిన ప్రభుత్వ ఉద్యోగులే అవినీతి కి పాల్పడితే ప్రజలకు మంచి పాలన ఎలా అందుతుంది. అందుకే జిల్లా స్థాయి లో అవినీతి ని అరికట్టడానికి బాధ్యత కలెక్టర్ లు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు పని చేసే విదంగా ఆదేశాలు ఇవ్వాలని, అవినీతి కి పాల్పడిన ఉద్యోగుల పైన కఠిన చర్యలు చేపట్టే విదంగా నెలలో ఒక రోజు అవినీతి నిర్మూలన కోసం జిల్లా కేంద్రం లో అధికారుల తోనూ ప్రజా ప్రతినిధుల తోనూ గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని డిమాండ్ చేస్తున్నారు.

## మాధవరం హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప రూరల్ మన జనప్రగతి మే 05:-** మాధవరం హ్యాండ్లూమ్ క్లస్టర్ అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.శనివారం మాధవరంలోని హ్యాండ్లూమ్ క్లస్టర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ (జఖీజ)ను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ సందర్భంగా క్లస్టర్‌లోని వీవర్స్ షెడ్, డై హౌస్ రూమ్‌లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. క్లస్టర్ అభివృద్ధికి అవసరమైన పనులకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డై హౌస్ మరియు షెడ్ల ఆధునీకరణ ద్వారా చేనేత కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి, హ్యాండ్లూమ్ అధికారులు , రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించిన ఉద్యాన అధికారి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి మే 02:** గత గురువారం రాత్రి వీచిన పెనుగాలుల ధాటికి పులివెందుల మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. ముఖ్యంగా నల్లపురెడ్డి పల్లె గ్రామంలో రైతులు సాగు చేసిన అరటి తోటలు భారీగా దెబ్బతిన్నాయి.ఈ నేపథ్యంలో, పులివెందుల ఇంచార్జ్ ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి శనివారం బాధిత ప్రాంతాలను సందర్శించి,క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించారు.నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారి హామీ ఇచ్చారు.బాధిత రైతు సోదరులు ఈ క్రింది సూచనలను పాటించాలని కోరారు.నష్టపోయిన రైతులు వెంటనే తమ గ్రామ పరిధిలోని రైతు సేవా కేంద్ర (ఆర్.ఎస్.కె) సహాయకులకు సమాచారం అందించాలన్నారు.తమ పొలాల వివరాలను నష్టపరిహార నివేదికలలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని పట్టాదారు పాసుబుక్ జిరాక్స్‌బ్యాంక్ అకౌంట్ వివరాలుఆధార్ కార్డు జిరాక్స్‌పై పత్రాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తక్షణమే అందజేయాలని వారు స్పష్టం చేశారు.మండల వ్యాప్తంగా జరిగిన నష్టంపై స్పందిస్తూ, ప్రాథమిక అంచనాల ప్రకారం పులివెందుల మండలంలో సుమారు 205 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని రాఘవేంద్ర రెడ్డి గారు తెలిపారు.ఈ మేరకు ప్రాథమిక నివేదికలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపినట్లు ఆయన వెల్లడించారు.ప్రభుత్వ సాయం అందే వరకు రైతులు ధైర్యంగా ఉండాలని,అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
03 -05-2026

# కృష్ణా జలాలతో బోరుబావులను రీఛార్జ్ చేస్తాం: టి హెచ్ ఎల్ సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**లింగాల మన జన ప్రగతి మే 02:-**మండల పరిధిలోని గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోతుండడముతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తమ దృష్టికి వచ్చిందని,పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి ఆదేశాల మేరకు వెంటనే బోరుబావులు నీటితో రీఛార్జ్ చేసి నీటిమట్టం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు శుక్రవారం రాత్రి గుణకనపల్లి గ్రామంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు. గత 20 రోజులుగా గునకనపల్లి, రామన్నూతలపల్లి,చిన్న కుడాల గ్రామాల్లో క్రమేపి బోరు బావుల్లో నీటిమట్టం తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఆ గ్రామాల్లో అడుగంటిపోయిన భూగర్భ జలాల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసిన "జలకళ"లో భాగంగా పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఒక అద్భుతమైన సంకల్పంతో ముందుకు వచ్చారన్నారు. ఆయా గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న సాగు,తాగునీటి సమస్యలను పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ దృష్టికి గునకనపల్లె గ్రామ ప్రజలు తీసుకెళ్లారు. వెంటనే సమస్యను అమర్నాథ్ యాదవ్ బీటెక్ రవి గారికి వివరించారు. రైతుల కష్టాలను గుర్తించి బీటెక్ రవి ఏమాత్రం ఆలస్యం చేయకుండా, తన సొంత నిధులను వెచ్చించి యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించారు.ఈ బృహత్తర ప్రాజెక్టులో భాగంగా కొత్తగా బోర్లను శుక్రవారం రాత్రి ప్రారంభించారు. ఈఆ బోర్ల ద్వారా లింగాల కుడి కాలవ వద్ద నుంచి కృష్ణా జలాల (గుణకణపల్లి ఎత్తిపోతల పథకం) నీటిని పైపులైన్ల తో అనుసంధానం చేసి ఖాళీ బోర్లలోకి ఆ నీటిని పంపించి భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ విధానం ద్వారా ఎండిపోయిన బోర్లు మళ్లీ జలకళను సంతరించుకోవడమే కాకుండా, ఈ మూడు గ్రామాల పరిధిలో భూగర్భ జలమట్టం పెరిగి రైతులకు శాశ్వత ఉపశమనం లభించనుందన్నారు. భగీరథ ప్రయత్నాన్ని తలపిస్తున్న ఈ పనులను తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి గుణకనపల్లి గ్రామ సమీపంలోని కృష్ణాజిల్లాల పైపు వద్ద బోర్ బండితో శుక్రవారం రాత్రి బోర్లు వేయిస్తూ స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించారు. లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, అభిలాష్ యాదవ్, రైతు ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన గనులు,గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఈశ్వరరాజు వర్మ



**కాకినాడ మన జనప్రగతి మే 02:-**గ్రంధాలయాలు విజ్ఞాన గనులని ,పుస్తకాలు చదివే కొద్దీ జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని,కావున ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు అంతా గ్రంధాలయాల బాట పట్టాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ భూపతి రాజు ఈశ్వర రాజు వర్మ తెలిపారు.శనివారం ఉదయం 9 గంటల సమయంలో పిఠాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను ఆయన ఆకస్మికంగా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 102 గ్రంథాలయాల్లో ఈ వేసవి శిక్షణ తరగతులను ఉచితంగా నిర్వహిస్తున్నామని,కావున విద్యార్థులు సెల్ ఫోన్ కి బానిస కాకుండా ఈ 40 రోజుల్లో గ్రంథాలయాల బాట పట్టి విజ్ఞాన వినోదాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు.ఆయన వేసవి శిక్షణ తరగతుల లో శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్ ను పేరుపేరునా పిలిచి విద్యార్థులకు ఏఏ అంశాలపై శిక్షణ ఇస్తున్నది సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మమేకమై వారు నేర్చుకున్న బోధనా అంశాలపై స్వయంగా ప్రశ్నలు వేసి వారిచే చెప్పిన జవాబులు విని ఆనందం చెందారు.గత ఐదు రోజులుగా పిఠాపురం శాఖ గ్రంధాలయం నందు వివిధ అంశాలపై శిక్ష నను శిక్షణను ఇస్తున్న రిసోర్స్ పర్సన్స్ అందర్నీ స్వయంగా పేరుపేరునా అభినందించారు .ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు బోధించని అంశాలను కూడాఈ వేసవి శిక్షణా తరగతుల్లో విద్యార్థులకు చెప్పాలని,విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఆహ్లాద కరమైన వాతావరణంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించాలని,విద్యార్థులు కుఒత్తిడి లేని విధంగా పాఠ్యాంశాలను బోధించడానికి చర్యలుతీసుకోవాలని గ్రంథాలయాధికారి ఆర్.వెంకట రాముని ఆయన ఆదేశించారు.విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా మానసిక పరిపక్వత కలిగే విధమైన అంశాలను విద్యార్థులకు తెలియచెప్పాలని ఉపాధ్యాయులు ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకులు పైండా శ్రీనివాసరావు ,డ్రాయింగ్ ఉపాధ్యాయులు దాకే ఆనంద్ కుమార్, కాలిగ్రాఫ్ నిపుణులు బోండా రామకృష్ణ, ప్రముఖ యోగా అధ్యాపకురాలు శ్రీమతి వనం సత్యప్రియ, గణిత మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ అధ్యాపకులు కే.ఎస్ లక్ష్మణ్,వివిధ పాఠశాలలకు చెందిన 56 మంది విద్యార్థులు ,గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పులివెందులలో చల్ల బోనాల కార్యక్రమం... జంతుబలి, మాంస విక్రయాలపై నిషేధం



**పులివెందుల, మన జనప్రగతి మే 02:-**పులివెందుల పట్టణ ప్రజలకు దేవర కమిటీ ముఖ్య ప్రకటన విడుదల చేసింది. పట్టణంలో అమ్మవార్లకు చల్లబోనం సమర్పించే ప్రత్యేక కార్యక్రమం నేడు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి నిర్వహించనున్నట్లు తెలియజేసింది.పట్టణంలో అమ్మవారి దేవాలయాలు అధికంగా ఉన్న నేపథ్యంలో, అమ్మవారిని శాంతపరచే ఉద్దేశంతో చల్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ వెల్లడించింది. ఈ సందర్భంగా స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ బలిజ సంఘం వద్ద భక్తులు బోనాలను తీసుకుని చేరాలని సూచించింది. అక్కడి నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు చల్ల బోనాలు సమర్పిస్తారు.ఈ కార్యక్రమం జరిగే రోజున పట్టణంలో ఎటువంటి జంతుబలి నిర్వహించరాదని కమిటీ స్పష్టం చేసింది. అలాగే మాంసం విక్రయాలు చేయరాదని వ్యాపారులను కోరింది.చల్ల బోనం తయారీకి ముందుగా కొత్త మట్టి కుండను కొనుగోలు చేసి, దానిని శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి. ఉప్పు లేకుండా అన్నం వండి, కుండకు పసుపు రాసి, కుంకుమతో ఐదు బొట్లు పెట్టాలి. తెల్ల దారాన్ని పసుపుతో అలంకరించి, తమలపాకు, వేపమండ, పూలతో ముడి వేసి కుండకు కట్టాలి.అన్నం చల్లారిన తర్వాత దానిని కుండలో వేసి, ఉ. ప్పు లేకుండా పెరుగుతో కలిపి, అందులో ఎర్రగడ్డను ఉంచాలి. చివరగా కుండకు మూత జాక్. చల్ల బోనాన్ని సిద్ధం చేయాలి.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని సంప్రదాయాలను పాటించాలని దేవర కమిటీ విజ్ఞప్తి చేసింది.

# బయనపల్లె(కొండపేట) గ్రామపంచాయతీలో స్వచ్ఛరథం పనితీరును పరిశీలించి నా ఎంపిడిఓ.కిరణ్ మోహన్ రావు




**చెన్నూరు మన జనప్రగతి మే 02:-** చెన్నూరు మండలంలోని బయనపల్లి గ్రామ పంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్రస్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తిరుగుతున్న స్వచ్ఛ రథాన్ని మండల అభివృద్ధి అధికారి . కిరణ్ మోహన్ రావు డిప్యూటీ ఎంపీడీవో రామచంద్ర రెడ్డి, రాంమోహన్ రెడ్డి.మరియు పంచాయతీ అభివృద్ధి అధికారి సందర్శించి కార్యక్రమం అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు స్వచ్ఛ రథం నిర్వహణ, ప్రజల్లో కల్పిస్తున్న అవగాహన, రథం ద్వారా అందిస్తున్న సేవలపై ఎండిఎం ఆపరేటర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు తమ ఇళ్లలోని పాత ప్లాస్టిక్ వస్తువులు, వాడని సామగ్రి మరియు అనవసర వ్యర్థాలను స్వచ్ఛ రథం వద్ద అందజేసి, దానికి బదులుగా రథంలో అందుబాటులో ఉన్న ఉపయోగకరమైన సరుకులను పొందాలని అధికారులు ప్రజలను కోరారు.స్వచ్ఛ రథం గ్రామ పంచాయతీకి చేరుకునే రెండు రోజుల ముందుగానే టామ్‌టామ్, మైక్‌సెట్‌ల ద్వారా గ్రామ ప్రజలకు విస్తృతంగా సమాచారం అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే స్వచ్ఛ రథం వెంబడి గ్రీన్ అంబాసిడర్లు గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రత, చెత్త వర్గీకరణ, ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.అధికారులు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పాత మరియు పనికిరాని వస్తువులను సరైన విధంగా నిర్వహించడం, తడి మరియు పొడి చెత్తను వేరు చేయడం ద్వారా గ్రామాన్ని స్వచ్ఛంగా మార్చవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛ గ్రామ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.

# మాధవరం హ్యాండ్లూమ్ పార్క్ కోసం నేతల విజ్ఞప్తి..!


- ప్రభుత్వ భూమి కేటాయించాలని కలెక్టర్‌కు వినతి
- ఉపాధి భద్రతతో పాటు చేనేత రంగ అభివృద్ధికి ఆశలు



**సిద్దవటం మన జనప్రగతి మే 02:-** మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని నేత కార్మికుల జీవనోపాధి అభివృద్ధి కోసం "మాధవరం హ్యాండ్లూమ్ పార్క్" ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని నేత కార్మికులు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు. శనివారం యస్.కె.ఆర్ నగర్ లోని చేనేత క్లస్టర్ ని సందర్శించడానికి వచ్చిన కలెక్టర్ గారికి స్థానిక చేనేత కార్మికులు సిద్ధవటం మండలం పెద్దపల్లి రెవెన్యూ పంచాయతీ, యస్.కె.ఆర్ నగర్ గ్రామంలోని సర్వే నెం. 1069/3లో 1.27 ఎకరాలు, సర్వే నెం. 1069/5లో 1.07 ఎకరాలు, మొత్తం 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిలో హ్యాండ్లూమ్ పార్క్ నిర్మించాలని కోరారు. అలాగే సర్వే నెం. 905లో 0.35 సెంట్లలో ఇప్పటికే ప్రభుత్వ నిధులతో నిర్మించిన చేనేత క్లస్టర్ భవనాన్ని కూడా ఈ పార్క్‌లో భాగం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేత కార్మికుల సంక్షేమం, ఉపాధి భద్రత, ఆర్థికాభివృద్ధి కోసం మైలవరం ప్రాంతంలో ఏర్పాటు చేసిన టెక్స్టైల్ పార్క్ తరహాలోనే మాధవరం హ్యాండ్లూమ్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు. ఈ పార్క్ ఏర్పాటు వల్ల మాధవరం-1 పరిధిలోని అన్ని గ్రామాల నేత కార్మికులకు శాశ్వత ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధికి ఇది దోహదపడటంతో పాటు నేత కార్మికుల కుటుంబాల ఆర్థిక భద్రతకు బాటలు వేస్తుందని వినతి పత్రంలో తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల చేనేత రంగం అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని నేత కార్మికులు తమ కుటుంబాల భవిష్యత్తు కోసం ఈ భూమిని మాధవరం హండ్లూమ్ పార్క్ అభివృద్ధికి కేటాయించి అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో స్దానిక చేనేత సొసైటీ అధ్యక్షులు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఓం నమో నారాయణ నామస్మరణతో మార్మోగుతున్న రామాపురం

- భక్తులను అలరించిన నాలుగవ రోజు బ్రహ్మోత్సవాలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 02:-**నమో నారాయణ నామస్మరణతో వైయస్సార్ జిల్లా కమలాపురం మండలం రామాపురం పుణ్యక్షేత్రం, భక్తి పారవశ్యంతో అలరారుతోంది. నిత్యకళ్యాణ దేవత మూర్తులుగా వెలుగొందుతున్న శ్రీ మహాలక్ష్మీనారాయణ స్వామి,శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ సంజీవిని మూలికా సహిత వీరంజనేయ స్వామి వారు వెలిసిన మహా పుణ్య క్షేత్రం లో ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో నాలుగవ రోజైన శనివారం నేపాల్ కు చెందిన ప్రముఖ వేద పండితులు ఘనపాటి సౌరబ్ మహా చండీయాగం నిర్వహించారు. మండుతున్న ఎండలో హోమగుండం ఎదురుగా కూర్చొని చండీ పారాయణం చేయుచు హోమం నిర్వహించడం భక్తులను చాలా ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం భానుని తాపానికి కనీసం ఐదు నిమిషాలు ఎండలో నిలబడలేని పరిస్థితుల్లో దాదాపు మూడు గంటలకు పైగా ఎటువంటి ఆచ్ఛాధన లేకుండా భగ భగ మండుతున్న హోమ గుండం ఎదురుగా కూర్చుని చండీ పారాయణం చేయడం గమనించిన భక్తజనులు ఆయన భక్తి పారవశ్యానికి ముగ్ధులయ్యారు. శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి, శ్రీ వల్లి దేవ సేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ సంజీవని మూలిక సహిత వీరాంజనేయ స్వామి మూల విరాట్ విగ్రహ మూర్తులకు ప్రాకార దేవతా మూర్తులకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం సుహాసిని పూజ వైభవంగా చేశారు. పూజ సేవల కార్యక్రమ నిర్వాహకులు కాశీభట్ల శివరామశర్మ, కలువడి వెంకటేశ్వరశర్మ పర్య వేక్షణ చేసారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ యాగశాల బ్రహ్మ స్థానంలో పూజలు చేశారు. ప్రముఖ వేద పండితులు మారుతీరామ శర్మ సుందరకాండ పారాయణం యధావిధిగా నాలుగవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన సేవకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ దేవాలయానికి విచ్చేసిన భక్తులకు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయడం తో పాటు ఎండలకు ఇబ్బంది లేకుండా తగిన సౌకర్యాలు కల్పించారు. ఆలయ బ్రహ్మోత్సవాలలో శనివారం నాడు కమలాపురం మాజీ శాసన సభ్యులు గండ్లూరి వీరశివారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి కమలాపురం మండలం కుప్పూరి వారి పల్లె మోహన్ రెడ్డి, ఎర్రగుంట్ల మండలం పెదనపాడు ఎల్ జి ఆర్, కుటుంబ సమేతంగా దేవతామూర్తులను దర్శించి పూజలు నిర్వహించారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడిని దర్శించుకున్న నిర్మలానంద స్వామీజీ



**ఒంటిమిట్ట మన జనప్రగతి మే 02:-** ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ 70వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన ప్రధాన శిష్యులు శ్రీ నిర్మలానంద స్వామీజీ శనివారం ఒంటిమిట్టలోని చారిత్రక శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. రవిశంకర్ స్వామీజీ పేరుమీద ప్రత్యేక అర్చన నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన నిర్మలానంద స్వామీజీకి అర్చకులు, అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం సీతా సమేత లక్ష్మణ కోదండరామ స్వామి వార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజలు, అర్చనల్లో స్వామీజీ పాల్గొన్నారు. దర్శనం అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ విశిష్టత,చారిత్రక నేపథ్యాన్ని అర్చకులు స్వామీజీకి వివరించారు. డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ ఆర్.జివి రెడ్డి, చంద్ర స్వామి, మామిళ్ళ శ్రీహరి, యోగా శిక్షకుడు వీరభద్రా రెడ్డి, మేరువ లక్షుమయ్య తదితర భక్తులు పాల్గొన్నారు.స్వామీజీ రాకతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది.

# సత్తాచాటిన పులివెందుల జడ్పీహెచ్ గర్ల్స్ స్కూల్ విద్యార్థినిలు

- మండల ఫస్ట్ సెకండ్ స్థానాలు కైవసం





**పులివెందుల జన ప్రగతి మే 02 :-** పులివెందుల పట్టణంలోని వందేళ్ళ చరిత్ర కలిగిన గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు సత్తా చాటారు. 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల పరంగా మండల స్థాయిలో మొదటి, రెండవ స్థానాలను సాధించారు. ఈ పాఠశాలలో చదువుతున్న పీ. సలోని 579 మార్కులు సాధించి మండల మొదటి స్థానం సాధించగా, 577 మార్కులు సాధించి ఇమాంబి ఆలియా రెండో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మొత్తం 15 మంది విద్యార్థినిలు 500 మార్కులకు పైగా సాధించడం విశేషం. ఈ పాఠశాలలో మొత్తం విద్యార్థులు 91 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరుకాగా 73 మంది ఉత్తీర్ణులై 80 శాతం ఫలితాలను సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు గంగిరెడ్డి వెల్లడించారు. పట్టణంలో బాలికల హైస్కూల్ లో ఈ ఫలితాలు సాధించడం పట్ల ఇటు అధ్యాపకులు అటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కౌడ అభివృద్ధికి కృషి: చైర్ పర్సన్ తలాటం సత్య



**కాకినాడ మన జనప్రగతి మే 02:-** కాకినాడ అర్బన్ అభివృద్ధి మండలి (కవుడ) చైర్మన్గా తనను ఎంపిక చేయడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ తోట సుధీర్, జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబులకు ధన్యవాదాలు తెలుపుతు న్నానని కవుడ చైర్మన్గా ఎంపికైన తలాటం నాగ వెంకట సత్యనారాయణ (సత్య) ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఆయన పేర్కొన్నారు. శనివారం మెయిన్ రోడ్లో ఉన్న ఆయన కార్యాలయంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ కవుడ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఒకరోజు బిల్డర్లతో సమావేశమయ్యి దానిని అభివృద్ధి చేసి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతానన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధుల వారి సమయాన్ని తీసుకుని త్వరలో భారీ ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తానన్నారు. తనపై కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. అందరి సహకారంతో కవుడ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని సత్య చెప్పారు.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
03 -05-2026

# నేమకల్లు ఆంజనేయునికి తులసి మాలలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్ మన జనప్రగతి మే 02:-**మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో అంజన్నకు తులసి మాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని మల్లె పూలు పుష్పాలంకరణతో అలంకరించి భక్తిశ్రద్ధలతో ఆరాధించారు.ఈ సందర్భంగా నలుమూల ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అంజన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకులు అనీల్ కుమార్ చార్యుల వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు, తెల్లవారుజామున పవిత్ర జలాలతో స్వామివారి విగ్రహానికి అభిషేకం చేసి,అనంతరం పంచామృతాభిషేకం, కుంకుమార్చన,ఆకుల పూజలు నిర్వహించారు.ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# ఉద్దేహాల్‌లో మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణపై అవగాహన




**బొమ్మనహాల్ మన జనప్రగతి మే 02:-** మండల పరిధిలోని ఉద్దేహాల్ గ్రామంలో స్తానిక ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని పైగడ్డ వీధిలో ప్రజలకు మలేరియా, డెంగ్యూ,చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులపై మరియు దోమల ద్వారా వ్యాపించే జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి,ఇళ్ల చుట్టూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు.కుండీలు,టైర్లు, డబ్బాలు వంటి చోట్ల నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అలా ఉండటం వల్లన వాంతులు, విరేచనాలు వంటిఅంటువ్యాధులు నివారించేందుకు తాగునీటిని మరిగించి చల్లార్చి తాగాలని, ఆహారంలో శుభ్రత పాటించాలని తెలిపారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో బయట పనులకు వెళ్లే వారు తలకు రుమాలు,టోపీ,గొడుగు వంటివి ఉపయోగించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పి నాగమణి,ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్,శారద, ఆశ కార్యకర్తలు ఈరమ్మ,హరిత,లక్ష్మి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైవీయూలో ఆకట్టుకుంటున్న చిత్ర ప్రదర్శన



**కడప మన జనప్రగతి మే 02:-**యోగి వేమన విశ్వవిద్యాలయంలో లలిత కళల విభాగం "ది గోల్డెన్ త్రిషోల్డ్ " ఆర్ట్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంటుంది.విశ్వవిద్యాలయంలోని పలు శాఖల విద్యార్థులతో పాటు కడప నుంచి మన విద్యాసంస్థల నుంచి విద్యార్థులు చిత్రకళ ప్రదర్శనను సందర్శించారు. లలిత కళల విభాగం విభాగాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు,అధ్యాపకులు,చిత్రకళ విద్యార్థులు చిత్రాల నేపథ్య వివరాలను దగ్గరుండి వివరిస్తున్నారు. విద్యార్థులను చక్కటి చిత్రాలు గీశారంటూ పలువురు ప్రశంసించారు. ఈ చిత్ర కళా ప్రదర్శన ఈనెల 10వ తేదీ వరకు కొనసాగుతుందని డాక్టర్ మృత్యుంజయరావు తెలిపారు.

# అట్టహాసంగా జరుగుతున్న అగస్తీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 02:-** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ప్రొద్దుటూరు మన అగస్త్యేశ్వర ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా పదవ రోజు ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అమ్మవారికి కుంకుమార్చనలు దీక్షామంటప పూజలు దీక్షా హోమములు నిత్య గ్రామ బలిహరణ మహా పూర్ణాహుతి వసంతోత్సవం త్రిశూల స్నానం స్వామి అమ్మవార్ల మెరవణి మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ సాయంత్రం నిత్య గ్రామ బలిహరణ స్వామి అమ్మవార్లు అశ్వ వాహనం పై గ్రామోత్సవం, మూక బలి, ధ్వజారోహణ వంటి కార్యక్రమములు అట్టహాసంగా జరిగాయి. ఆలయమునకు వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని దర్శించి సేవించి తరించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# ఉరవకొండలో ఉచిత వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభం



**ఉరవకొండ మనజనప్రగతి మే 02:-** స్థానిక విద్యార్థులు, యువతకు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించింది. నేటి నుండి ఉరవకొండలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలులి ఘనంగా ప్రారంభం కానున్నాయి.శిక్షణ వేదికలు మరియు క్రీడలు క్రీడాకారుల సౌకర్యార్థం వేర్వేరు ప్రాంతాల్లో శిక్షణను ఏర్పాటు చేశారు బాస్కెట్‌బాల్, వాలీబాల్.ప్రభుత్వ ఉన్నత పాఠశాలటేబుల్ టెన్నిస్‌సమయ వేళలుశిక్షణ శిబిరాలు ప్రతిరోజూ రెండు విడతలుగా సాగుతాయిఉదయం:6:30 నుండి 8:00 వరకు. సాయంత్రం: 5:30 నుండి 6:30 వరకు.ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పర్యవేక్షణలో ఈ శిబిరాలు జరుగుతాయి. కాలపరిమితి: మొత్తం 30 రోజుల పాటు శిక్షణ కొనసాగుతుంది. నైపుణ్యం కలిగిన సీనియర్ క్రీడాకారులు మెళకువలను నేర్పిస్తారు. లిఅర్హత: 8 నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలు అందరూ అర్హులే.క్రీడల వల్ల కేవలం శారీరక దృఢత్వమే కాకుండా, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ మరియు నాయకత్వ లక్షణాలు అలవడతాయి. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలనుకునే వారికి ఇదొక చక్కని వేదిక అనికోచ్ ఎర్రిస్వామ అన్నారు రిజిస్ట్రేషన్ మరియు వివరాల కోసంఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చు సెల్ 9704532806మీ పిల్లల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని తప్పక ఉపయోగించుకోండి!

# సింగేపల్లిలో ఆర్డిటి కాలనీలో దాహం కేకలు ఉధృతం

- కొత్త బోరు ఏర్పాటుతో తాగునీటి సమస్య పరిష్కారం
- మన జనప్రగతి వార్తా కథనానికి స్పందించిన అధికారులు





## సింగేపల్లి ఆర్డిటి కాలనీలో దాహం కేకలు ఉధృతం


- నాలుగు రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచింది
- బోర్ల వద్ద క్యూల్లో నిలబడుతున్న ప్రజలు
- అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం

**బొమ్మనహాల్ మన జనప్రగతి మే 01:-**మండల పరిధిలోని సింగేపల్లి గ్రామం ఆర్డిటి కాలనీలో త్రాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత నాలుగు రోజులుగా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదో రోజుకు చేరుతున్న ఈ సమస్య ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది.త్రాగునీరు అందక ప్రజలు పంట పొలాల్లోని కరెంటు బోర్ల వద్దకు వెళ్లి గంటల తరబడి క్యూలో నిలబడి నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ నీటినే త్రాగడానికి, వంటకు, ఇతర గృహ అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం హృదయ విదారకంగా మారింది.ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సమస్యను ప్రత్యక్షంగా గమనించిన అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. "మా దాహం ఎవరికీ కనిపించడంలేదా?" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పంచాయతీ మరియు మండల అధికారులు తక్షణ చర్యలు తీసుకుని నీటి సరఫరాను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. సమస్య పరిష్కారం ఆలస్యమైతే పరిస్థితి మరింత విషమించవచ్చని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**బొమ్మనహాల్ మన జనప్రగతి మే 02:-**మండల పరిధిలోని సింగేపల్లి గ్రామం ఆర్డిటి కాలనీలో గత నాలుగు రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కనీసం త్రాగు నీరు అందక కాలనీవాసులు పంట పొలాల్లోని బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్న..సమస్యను శుక్రవారం "మన జనప్రగతి" వార్త పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన పంచాయతీ అధికారులు శనివారం కొత్త బోరు ఏర్పాటు చేసి కాలనీలో త్రాగునీటి సమస్యను పరిష్కరించారు.
గత నాలుగు రోజులుగా నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడిన ప్రజలు, కొళాయిలకు నీరు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు, సంభందిత పంచాయితీ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించడంపై కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు,

# మాచుపల్లిలో వైభవంగా శ్రీ రేణుక ఎల్లమాంబ.. జమదగ్ని మహర్షి కళ్యాణ మహోత్సవం



**సిద్ధవటం మన జనప్రగతి మే 02:-** మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమాంబ తిరుణాల వేడుకలు కన్నుల పండువగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ జగజ్జనని రేణుక ఎల్లమాంబ సమేత జమదగ్ని మహారాజు ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం వంటి కార్యక్రమాలతో కళ్యాణ ఘట్టం ప్రారంభమైంది. వేద పండితులు రంగసముద్రం మల్లికార్జున శర్మ, సుబ్రమణ్యం శర్మ, ప్రదీప్ శర్మల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి. యజ్ఞోపవీత ధారణ, కంకణ ధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, మరియు ముత్యాల తలంబ్రాల వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించేందుకు మాచుపల్లి గ్రామం నుండే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కళ్యాణం అనంతరం భక్తులు రేణుక ఎల్లమాంబ మూలవిరాట్‌ను దర్శించుకుని కాయాకర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.



# బొమ్మనహాల్‌లో కురుబ సంఘం నూతన మండల కార్యవర్గం ఎన్నిక



**బొమ్మనహాల్ మన జనప్రగతి మే 02:-**బొమ్మనహాల్ మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాల కురుబ సంఘం పెద్దలు నేతలు అందరూ పెద్ద ఎత్తున కలిసి నూతన మండల కార్యవర్గ కమిటీని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మల్లికార్జున ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఎన్నికైన మండల కమిటీని అధ్యక్షులవారు క్రింది విధంగా చదివి వినిపించారు,గౌరవ అధ్యక్షుడిగా,డి.దిలీప్ కుమార్, అధ్యక్షుడిగా,కె.కె.తిప్పేస్వామి (నేమకల్లు)ఉపాధ్యక్షులుగా యం. తిప్పేస్వామి (బొమ్మనహాల్) సన్నద్యావి అంజిని (ఉంతకల్లు) ప్రధాన కార్యదర్శిగా,ఫోటో మల్లి (అర్.వన్నూరుస్వామి,గోవిందవాడ) ప్రచార కార్యదర్శిగా వి.కె. హిర్ధారప్ప (నేమకల్లు) కార్యవర్గ సభ్యులుగా అశోక్ (సిద్ధారాంపురం) ఏ.రమేష్ (ఉద్దేహాళ్) ఎన్నుకోవడం జరిగింది,ఈ సందర్భంగా ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ.. సంఘ ఐక్యతతో ముందుకు సాగితే కురుబ సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, అదేవిధంగా పెద్దలు నాయకులు పరస్పరం సహకరించుకుని సామాజిక,ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తప్పక కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పి మల్లన్న,దిలీప్ కుమార్, లేపాక్షి హనుమంత రెడ్డి,గాలి బసప్ప,నాగరాజు,బసవరాజు శివారెడ్డి,వసంత,శంకర్,కృష్ణయ్య, అంజని,తిప్పేస్వామి,ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ యొక్క సమావేశానికి హాజరైన కురుబ సంఘం నాయకులు,పెద్దలు నూతన మండల కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు,

# మట్కా దందాపై పోలీసుల దాడి

- రూ.1.40 లక్షలు స్వాధీనం,6 మంది అరెస్ట్



**బొమ్మనహాల్ మన జనప్రగతి మే 02:-**బొమ్మనహాల్ మండల పరిధిలోని ఉంతకల్లు క్రాస్ వద్ద గుట్టు చప్పుడు కాకుండా మట్కా దందా నడుపుతున్న స్థావరం పై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ,స్థానిక మండల సబ్ ఇన్స్పెక్టర్ నబిరసూల్,ఆధ్వర్యంలో సమాచారం తెలుసుకొని మట్కా దందాపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక్క మట్కా నిర్వాహకుడు,5 మంది బీటర్లను అరెస్ట్ చేసి,వారి వద్ద నుండి రూ.1,40,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో ఎవరైనా మట్కా నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తూ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు,ఇంకా మండలంలో ఎక్కడైనా మట్కా కార్యకలాపాలపై సమాచారం ఉంటే డయల్ 100కు లేదా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నంబర్ 9346010584 కు సమాచారం అందించాలని తెలిపారు,అదేవిదంగా ఎవరైనా సమాచారం ఇచ్చిన వారివివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు,అలాగే బెట్టింగ్,డ్రగ్స్ వంటి వ్యసనాల నుంచి యువత దూరంగా ఉండాలని,ఇలాంటి కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వైభవంగా హంస వాహన సేవ






**ఉరవకొండ మన జనప్రగతి మే 02:-** పెన్నహోబిలం క్షేత్రంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం స్వామివారికి అత్యంత భక్తిశ్రద్ధలతో లిహంస వాహన సేవ ను నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారు హంస వాహనంపై అధిష్ఠించి ఆలయ మాడ వీధులలో విహరించారు జ్ఞానానికి, పవిత్రతకు నిదర్శనమైన హంస వాహనంపై స్వామివారిని దర్శించుకోవడం వల్ల అజ్ఞానం తొలగి, బుద్ధి వికాసం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక అలంకరణలు మరియు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తుల కోలాహలంఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గోవింద నామస్మరణతో పెన్నహోబిలం క్షేత్రం మారుమోగింది.ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా వేలూరు నారమ్మ మనవడు రంగయ్య (అమిద్యాల)మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకను విజయవంతం చేయడంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యస్. రమేష్ బాబులి ఆలయ అర్చక బృందం, దేవస్థాన సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది సమన్వయంతో వ్యవహరించారు.

# నాందేడ్ల భాస్కర్ రావుకు ఘన నివాళి



**హైదరాబాద్ మన జనప్రగతి మే 02:-** మాజీ సీఎం స్వర్గీయ నాందేడ్ల భాస్కర్ రావు సంస్మరణ సభ శనివారం జూబ్లీహిల్స్ కన్వేన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అంబర్పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్.లక్ష్మణ్ యాదవ్, పుల్లా నారాయణస్వామి, తొలుపునూరి కృష్ణాగౌడ్, ఎస్.హరినాథ్ రెడ్డి, దిలీప్ కుమార్ నేత, దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొని నాందేడ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాస్కర్ రావు కుమారుడు, ఏపీ రాష్ట్ర మంత్రి నాదేండ్ల మనోహర్ రావు కుటుంబ సభ్యులను వారు ఈ సందర్భంగా పరామర్శించారు.

# అంజన్న సన్నిధిలో ప్రధాన అర్చకుడి అక్రమాలు - భక్తుల్లో తీవ్ర ఆగ్రహం..!

**టికెట్ ఉన్నా అదనపు వసూళ్లు**

**హారతి కానుకల దుర్వినియోగం ఆరోపణలు**

**అర్చకుడి దురుసు ప్రవర్తనపై ఫిర్యాదులు**

**వేరే రాష్ట్ర భక్తులకు కూడా వదలని పూజారులు**

**పూజల పేరుతో అదనపు వసూళ్లు..భక్తుల ఆవేదన.**

**పులివెందుల స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి మే 02:**-వైఎస్సార్ కడప జిల్లా చక్రాయపేట మండలంలోని శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తులు అన్యాయ వసూళ్లకు గురవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ నుంచి సింధూర పూజ కోసం వచ్చిన భక్తుడు భరత్ తెలిపిన వివరాల ప్రకారం, రూ.500 టికెట్ కొనుగోలు చేసినప్పటికీ పూజా సామగ్రి ఇవ్వకుండా మరో రూ.200 ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. ఆ మొత్తాన్ని చెల్లించే వరకు పూజ నిర్వహించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రశ్నించగా అర్చకుడి అనుచరులు దురుసుగా ప్రవర్తించి భక్తులను తోసివుచ్చే ప్రయత్నం చేసినట్లు ఆరోపించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇలాంటి అనుభవాలు ఎదురవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. **హారతి కానుకల వివాదం - చర్యలు ఎక్కడ..?** హారతి పళ్లెంలో భక్తులు సమర్పించే కానుకలను హుండీలో వేయాల్సి ఉండగా, ప్రధాన అర్చకుడు వాటిని పక్కకు మళ్లిస్తున్నాడనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ విషయంపై



డ్యూటీలో ఉన్న ఆలయ ఇన్స్పెక్టర్ రవిచంద్ర రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జయచంద్ర రెడ్డి ప్రశ్నించగా, వారి పట్ల కూడా అర్చకుడు అనుచితంగా ప్రవర్తించినట్లు సమాచారం. దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, సహాయ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాడని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఇన్స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్‌లు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీసీ కెమెరాల్లో సంఘటనలు స్పష్టంగా కనిపిస్తున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల భక్తులు మండిపడుతున్నారు. **చర్యలు తీసుకోవాలనే డిమాండ్ - ఆలయ పరిరక్షణకు పిలుపు.** ప్రఖ్యాత శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న పరిణా మాలు ఆలయ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. భక్తుల మనోభావాలను కాపాడే విధంగా వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆలయంలో పారదర్శకతను పెంచి, పూజా విధానాల్లో క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసు కోవాలని సంబంధిత బాధితులు మరియు స్థానికులు కోరుతున్నారు.



# గండి క్షేత్రంలో అక్రమాలు ఆపాలి..జనసేన నేతల డిమాండ్..!

**ఆకు పూజకు అదనపు డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణ**

**అర్చకుల వ్యవహారంపై భక్తుల్లో ఆగ్రహం**

**అధికార యంత్రాంగం నిర్లక్ష్యంపై విమర్శలు**

**చర్యలు తీసుకోవాలని జనసేన నేతల డిమాండ్**

**వేంపల్లి మన జనప్రగతి మే 02:**-ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు అసౌకర్యాలు కలుగుతున్నాయన్న ఆరోపణలు మళ్లీ వెలుగులోకి వచ్చాయి. తెలంగాణకు చెందిన ఆర్యవైశ్య యువకుడు భార్గవ్ గండి క్షేత్రానికి వచ్చి చేదు అనుభవం ఎదుర్కొన్నట్లు తెలిపారు.ఆకు పూజ కోసం రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసినప్పటికీ, పూజ నిర్వహించాల్సిన అర్చకులు అదనంగా రూ.200 ఇవ్వాలని డిమాండ్ చేశారని ఆయన ఆరోపించారు. డబ్బులు ఇస్తేనే అర్చన చేస్తామని చెప్పినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై జనసేన పార్టీ వేంపల్లి మండల నాయకుడు గోసుల ఆంజనేయులు తీవ్రంగా స్పందించారు. గండి క్షేత్రంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. గతంలో కూడా అర్చకుల వ్యవహారంపై అనేక ఫిర్యాదులు వచ్చిన విషయం గుర్తు చేశారు. భక్తులు విశ్వాసంతో దేవాలయానికి వస్తే, ఇలాంటి అక్రమ వసూళ్లు ఎందుకు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిపాలనలో పారదర్శకత తీసుకురావాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు.



# సంచార జాతుల గౌరవప్రద జీవనమే లక్ష్యం: మంత్రి సవిత

**పెనుకొండ/శ్రీసత్యసాయి మన జనప్రగతి మే 02:-** రాష్ట్రంలో ఉన్న సంచార జాతుల వారు గౌరవ ప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సంచార జాతులకు గుర్తింపు కార్డులతో పాటు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను పలువురు సంచార జాతులకు చెందిన ప్రతినిధులు శనివారం కలిశారు. తమ జాతులకు కుల ధ్రువీకరణ జారీ సమయంలో డీఎన్టీ అని పేర్కొంటూ నిర్ణయం తీసుకోవడంపై వారు ఆనందం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీల్లో అన్ని సామాజిక వర్గాల వారికి ఆర్థిక,



రాజకీయ, సామాజిక గుర్తింపు తీసుకురావడమే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా సంచార జాతుల వారిని అన్ని విధాలా భరోసానిస్తోందన్నారు. సంచార జాతుల వారికి గుర్తింపు ప్రధాన సమస్యగా మారిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే గుర్తింపు కార్డుల జారీపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీపైనా చర్యలు తీసుకుంటామన్నారు. సంచార జాతుల అభివృద్ధి విద్యతోనే ముడిపడి ఉందన్నారు. సంచార జాతుల వారికి ఇళ్లు సహా పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తమ బిడ్డలను పాఠశాలలకు పంపించాలని సూచించారు. అంతకుముందు మంత్రి సవితను సంచార జాతుల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. మంత్రి సవిత ను కలిసిన వారిలో పూసల రవి, సి ఈశ్వర్ తేవర్, ముత్తు రామన్, మనీ కుమార్ తేవర్, పాండు దేవర్. పాండి తేవర్, శేఖర్ దేవ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను గుర్తించండి ఏరివేద్దాం..!

**'అక్రిడిటేషన్ల'లో అవకతవకలపై టీడబ్ల్యూజేఎఫ్ ఫిర్యాదుపై మంత్రి పొంగులేటి స్పందన**

**అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు**

**నిబంధనల పేరుతో పెద్దపత్రికలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం..**

**ఖమ్మం ప్రతినిధి, మన జనప్రగతి మే 02:** ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ల కేటాయింపులో పారదర్శకత లోపిస్తుందని, అనర్హులకు అక్రిడిటేషన్ల జారీకి కొందరు పైరవీకారులు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో అక్రిడిటేషన్ లు ఇవ్వటానికి వీల్లేదని, అనర్హుల జాబితాను తనకి ఇవ్వమని సూచించారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ కొంతమంది వివరాలు అందజేసింది. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు శనివారం మంత్రి పొంగులేటిని కలిశారు. అక్రిడిటేషన్ల ఎంపికలో పారదర్శకత లోపించిందని, ఎంపిక ప్రక్రియ సజావుగా సాగేలా చూడాల్సిన అక్రిడిటేషన్ ల కమిటీలో కొందరు తమకు అనుకూలమైన అనర్హులకు అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ బృందం మంత్రి దృష్టికి తీసుకువచ్చింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియను అబాసపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. అనర్హులు (నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ లు) అనేక మంది వివిధ పత్రికలు, వివిధ మీడియా సంస్థల యాజమాన్యాలకు డబ్బులు ముట్టజెప్పి అక్రమార్గంలో అక్రిడిటేషన్ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియ క్రమ పద్ధతిలో కొనసాగలేదని, ముందుగా పెద్ద పత్రికలు, ఆ తర్వాత మీడియం, చిన్న పత్రికలు, ఇండిపెండెంట్ జర్నలిస్టులు ఈ ఆర్డర్ లో ఎంపిక జరగాల్సి ఉండగా, దీనికి విరుద్ధంగా చేశారని పేర్కొంది. పెద్ద పత్రికల విషయంలో సంబంధం లేని సర్టిఫికెట్లను జొప్పించి సర్క్యులేషన్ పేరుతో రక రకాల కొర్రిలు పెడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చింది. అక్రిడిటేషన్ ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా..



సజావుగా సాగేలా చూడాలని కోరింది. అలాగే ఏ అర్హుడికి అన్యాయం జరగకుండా, అనర్హులకు అక్రిడిటేషన్ ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. రాజ్యసభ సభ్యుడి పి.ఆర్.ఓ, మంత్రుల ఫోటో గ్రాఫర్లు, మంత్రుల పి.ఆర్.ఓ లు, ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు, పత్రికల బి.ఎం, జి.ఎం. ఆర్.ఎం ల బంధువులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టుల భార్యలు, పిల్లలు, ఆటో డ్రైవర్లు, పాన్ షాపుల నిర్వాహకులు, అనధికారిక చిట్టీ వ్యాపారం నడిపే, వడ్డీ వ్యాపారాలు నడిపేవారికి కార్డులు జారీ కాకుండా చూడాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఏ ఒక్క అనర్హుడికీ కార్డు జారీ కాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జానీపాషా, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు తురగ ఆర్ మూర్తి, అక్రిడిటేషన్ కమిటీ మెంబర్స్ మధులత, అర్షద్, కొరకొప్పుల రాంబాబు, బాలకృష్ణ, శివారెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



**సింహాద్రిపురం మన జనప్రగతి మే 02:** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## జై జై శ్రీరామ్ శ్రీమన్నారాయణ నినాదాలతో గుడికెళ్దాం కార్యక్రమం విజయవంతం



**పత్తికొండ మన జనప్రగతి మే 02:-** పత్తికొండ పట్టణంలో నిర్వహిస్తున్న "గుడికెళ్దాం" కార్యక్రమం నాలుగో శనివారం ఘనంగా నిర్వహించబడింది.హిందూ సాంప్రదాయానికి అనుగుణంగా దీపారాధన, ఘంటానాదంతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది.ఈ కార్యక్రమంలో భాగంగా "మనమంతా హిందువులం - మనమంతా ఒకటే కుటుంబం" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ఆలయాలకు వచ్చి కలవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.రామాలయంలో జరిగిన సమావేశంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..వచ్చే వారంలో కూడా ఇదే ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించాలని,అందరూ డాక్టర్ రామ్మోహన్‌ను కలిసి మరింత బలంగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, గోరంట్ల, వీరయ్య శెట్టి, లాయర్ నాగభూషణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.భారత్ మాతాకీ జై నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

## నెల్లూరులో మహానాడు సందడి

**● ఏర్పాట్లపై మంత్రులు ఆనం, ఫరూక్, నారాయణ కీలక సమీక్ష ● రంగంలోకి దిగిన హేమాహేమీలు.. ● రాష్ట్రం గర్వించేలా మహానాడు విజయవంతానికి మంత్రులు, ఎమ్మెల్యేల మాస్టర్ ప్లాన్ ● మంత్రుల హైలెవల్ మీటింగ్ ● పక్కా ప్లాన్‌తో సిద్ధమైన నేతలు**



**నెల్లూరు మన జనప్రగతి మే 02:**-నెల్లూరు లో నిర్వహించనున్న మహానాడు పై మంత్రులు, ఎమ్మెల్యేలు శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ,దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్,జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొని మహానాడు వేదిక ఖరారు, బహిరంగ సభ స్థలం, వాహనాల పార్కింగ్ మరియు రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చే అతిథులకు, కార్యకర్తలకు కల్పించాల్సిన వసతి సౌకర్యాలపై సుదీర్ఘంగా చర్చించారు. నెల్లూరు జిల్లా ఇచ్చే ఆతిథ్యం రాష్ట్రస్థాయిలో ఒక మైలురాయిగా నిలిచిపోయేలా, మహానాడును కళ్లుమిరుమిట్లు గొలిపే రీతిలో విజయవంతం చేసేందుకు నేతలందరూ సమన్వయంతో భారీ ప్రణాళికను సిద్ధం చేశారు.

మన
# జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
03 -05-2026

# సమిష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తాము: మంత్రి నారాయణ

**నెల్లూరులో తొలిసారి మహానాడు**

**రంగంలోకి దిగిన టీడీపీ కీలక నేతలు**

**5 లక్షల మందితో బహిరంగసభ**

**వేదిక కోసం మంత్రి నారాయణ ఆధ్వర్యంలో టీడీపీ బృందం అన్వేషణ**

**4 ప్రదేశాల్లో స్థల పరిశీలన పూర్తి**

**జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు.**





**నెల్లూరు మన జనప్రగతి మే 02:-** తెలుగుదేశం పార్టీ ఏడాదికోసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకొనే మహానాడుకు తొలిసారి నెల్లూరు జిల్లా వేదిక కాబోతోంది ఈనెల 27 నుంచి 3 రోజుల పాటు జరగనున్న మహానాడు వేదిక ఎంపిక కోసం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ,సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ , టీడీపీ రాష్ట్రస్థాయి నేత జయరామిరెడ్డి, ముఖ్యనేతలతో కూడిన టీడీపీ బృందం శనివారం కోవూరు ,నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేసింది.కోవూరులో 2, నెల్లూరు రూరల్ ప్రాంతంలో 2 కలిపి మొత్తం 4 కీలక ప్రదేశాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ పరిశీలించిన ప్రాంతాల నివేదికను సెంట్రల్ పార్టీ ఆఫీస్‌కు పంపుతామన్నారు.మరో 2 రోజుల్లో వేదికపై పూర్తి క్లారిటీ ఇస్తామని తెలిపారు.మహానాడుకు సుమారు 5 లక్షల మంది ప్రతినిధులు,కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు.సమన్వయం చేసుకొంటూ సమిష్టి కృషితో మహానాడు ను దిగ్విజయం చేస్తామన్నారు .ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మహానాడును తెలుగుజాతి పండుగగా అభివర్ణించారు.జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా చేస్తామన్నారు.రాష్ట్ర అధికారప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ మహానాడును నెల్లూరులో నిర్వహించాలని నిర్ణయం తీసుకొన్న సీఎం చంద్రబాబు,యువనేత నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు .జిల్లాలో మొదటిసారిగా మహానాడు జరుగుతుండటం తమ అదృష్టమని వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యమంలో ఎమ్మెల్సీలు బీదా రవిచంద్ర ,సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణఈ రాజు,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .

# పదకవితా పితామహుడు అన్నమయ్య జయంతి ఘనంగా నిర్వహణ



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జన ప్రగతి మే 02:-**స్థానిక శ్రీరాములపేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో పదకవితా పితామహుడు అన్నమయ్య 618వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ..అన్నమయ్య జీవితాంతం శ్రీ వెంకటేశ్వర స్వామి సేవకే అంకితం చేసి సుమారు 32 వేల సంకీర్తనలు రచించారని తెలిపారు.ఎన్‌టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి.డి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..చిన్ననాటి నుంచే భక్తి భావంతో పెరిగిన అన్నమయ్యకు సంగీతం,సాహిత్యంపై ఆసక్తి ఉండి,సంస్కృతం మరియు తెలుగులో పట్టు సాధించి శ్రీ వెంకటేశ్వరుడిపై అనేక సంకీర్తనలు రచించారని పేర్కొన్నారు.ప్రఖ్యాత హరికథకుడు, అన్నమయ్య కళాపీఠం అధ్యక్షుడు యడవల్లి రమణయ్య మాట్లాడుతూ, అన్నమయ్య 1408లో తాళ్ళపాక గ్రామంలో జన్మించి "బ్రహ్మ కడిగిన పాదము" వంటి అమూల్య సంకీర్తనలతో పదకవితా పితామహుడిగా ఖ్యాతి గాంచారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు చిప్పగిరి ప్రసాద్, స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మరియు రోటరీ క్లబ్ అధ్యక్షుడు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య, రాష్ట్ర కోశాధికారి బోగా గంగాధర్, జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జలధార పనులను నిబద్ధతతో పూర్తి చేయండి

**● జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి**

**● రాజంపేట నియోజకవర్గ అధికారులతో జలధార కార్యక్రమం పై సమీక్ష సమావేశం**





**కడప మన జనప్రగతి మే 02:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార' కార్యక్రమం పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సభా భవనంలో సబ్ కలెక్టర్ భావనతో కలిసి ఆయన రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, తహశీల్దార్లు , ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.జలధార కార్యక్రమంతో పాటు జనగణన, ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ) పనుల పురోగతిపై ఆయన అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా రాజంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలలో గుర్తించిన పనులన్నింటినీ ఉపాధి హామీ పనుల కింద నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. చెరువులలో పూడిక పనులను గుర్తించి, ఆ మట్టిని(సిల్ట్ )రైతులు, గ్రామస్తులు ఉచితంగా తీసుకెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ అంశంపై అధికారులు గ్రామాల్లో టామ్ టామ్ వేయించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫీడర్ కెమాల్ లలో మళ్లింపు (డైవర్షన్) లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.అదేవిధంగా, ఎంపీడీవోలు ప్రతిరోజూ ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలని, పనుల్లో వేగం పెంచేలా గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. జలధార యాప్‌లో ఎటువంటి పెండింగ్ లేకుండా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. అంతకుముందు, జిల్లా కలెక్టర్ నందలూరు మండలంలోని లేపాకు చెరువు, మత్రిపల్లి ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి,ఎంపీడీవోలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఇతర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపే ప్రధానమని అవగాహన

**● పత్తికొండలో 3వ రోజు కొనసాగిన ఉచిత కంటి వైద్య శిబిరం**



**పత్తికొండ మన జనప్రగతి మే 02:-**ప్రపంచాన్ని చూడాలంటే కంటి చూపే అత్యంత ముఖ్యమని తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.రామారావు తెలిపారు.శనివారం పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం మూడో రోజు విజయవంతంగా కొనసాగింది.చెన్నై శంకర నేత్రాలయ కంటి ఆసుపత్రి మరియు బెంగళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని డాక్టర్ రామారావు సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శంకర నేత్రాలయ వైద్యులు అత్యాధునిక పరికరాలతో నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.శిబిరంలో సుమారు 145 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి కోఆర్డినేటర్లు అరులు, నీరంజన్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల 1976 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సింగరి శివయ్య, కిష్టప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బెంగళూరు వాసవి అన్నదాన ట్రస్ట్ నిర్వాహకులు సీతారామ్ మజ్జిగ పంపిణీ చేశారు. అడ్వకేట్ సురేష్ కుమార్, లెక్చరర్ వీరేశప్ప, యువ స్పందన సొసైటీ అధ్యక్షుడు సురేంద్ర, ఉపాధ్యక్షుడు లక్ష్మన్న, కార్యదర్శి నాగరాజు, సభ్యులు రమేష్, గిరి, రహిమాన్, జిలాన్, రాజేశ్వరి, వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చేనేతల లోగిళ్లలో 'ఉచిత' కాంతులు

**గత నెల 1 నుంచి ఉచిత విద్యుత్ అమలు**

**మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు**

**మర మగ్గం నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా అందజేత**

**జీరో పేమెంట్‌తో మే నెల విద్యుత్ బిల్లుల రాక**

**నేతన్నల కుటుంబాల్లో హర్షాతిరేకాలు**

**ఉచిత విద్యుత్'తో ఆర్థిక మేలు**

**సీఎం చంద్రబాబుకు ,మంత్రి లోకేశ్ కు చేనేతల ధన్యవాదాలు**

**నేతన్నలకు ఏడాది ఉపాధే లక్ష్యం : మంత్రి సవిత**





**అమరావతి మన జనప్రగతి మే 02:-** ఇచ్చిన మాటకు కట్టుబడుతూ కూటమి ప్రభుత్వం నెరవేర్చిన హామీ నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది. ఉచిత విద్యుత్ పథకం అమలులో భాగంగా తొలి నెలలో జీరో పేమెంట్ విద్యుత్ బిల్లు రావడంతో చేనేతలు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేనేత రంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తోంది. ఒకవైపు చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొచ్చేలా చర్యలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా పథకాలు అమలు చేస్తోంది. దీనిలో భాగంగా, గత నెల ఒకటో తేదీ నుంచి చేనేతలకు మేలు కలిగేలా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా లక్షా నాలుగు వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేసేలా చర్యలు చేపట్టింది. మగ్గంపై నేసే నేతన్నలకు నెలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేసే నేతన్నలకు 500 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఉచిత విద్యుత్ పథకం అమలుతో చేనేత కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలిగింది. ఒకవైపు చేనేత రంగ అభివృద్ధికి ప్రణాళికలు అమలుచేస్తూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా పథకాలు అమలు చేస్తోంది. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. ఏటా రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు కేటాయిస్తోంది. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తోంది. ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే చేనేత ఉత్పత్తులను డోర్ డెలివరీ చేస్తోంది. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందచేసింది.**జీరో విద్యుత్ బిల్లుల రాక** గత నెల ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి రావడంతో, గడిచిన రెండ్రోజుల నుంచి గ్రామాల్లో చేనేతలకు విద్యుత్ బిల్లులను ట్రాన్స్ కో అధికారులు అందజేస్తూ వస్తున్నారు. జీరో పేమెంట్ విద్యుత్ బిల్లులు రావడంతో, చేనేతల ఆనందానికి అవధుల్లేకుండాపోయింది. బిల్లులు చెల్లించాల్సిన అవసరంలేదని ట్రాన్స్ అధికారులు చెబుతుండడంతో వారంతా మురిసిపోతున్నారు. చేనేత, విద్యుత్ శాఖాధికారులు సమన్వయంతో పనిచేస్తూ నేతన్నల ఉచిత విద్యుత్ పథకం విజయవంతానికి తమ వంతు పాత్ర పోషించారు. రాష్ట్రంలో 50,252 మగ్గం నేతన్నల కుటుంబాలను, 6,995 మరమగ్గం మీద నేసే కుటుంబాలను ఉచిత విద్యుత్ పథకం కింద అర్హులుగా గుర్తించారు. వారికి ఉచిత విద్యుత్ సరాఫరా చేశారు. మిగిలిన అర్హులకూ ఉచిత విద్యుత్ పథకం వర్తించేలా కృషి చేస్తున్నారు.**ఉచిత విద్యుత్‌తో ఆర్థిక భరోసా** ఉచిత విద్యుత్ తో మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, సంవత్సరానికి రూ.8,640లు లబ్ధి కలుగనుంది. మరమగ్గం మీద నేసే కుటుంబానికి నెలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి కలుగనుంది. ఉచిత విద్యుత్ రూపంలో నెల నెలా ఆర్థిక భారం తప్పిందని, తమకు ఆర్థికంగా ఎంతో మేలు చేస్తోందని నేతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చినమాటకు కట్టుబడుతూ, ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు, కూటమి ప్రభుత్వానికి చేనేతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.**నేతన్నలకు 365 రోజులూ ఉపాధే లక్ష్యం** చేనేత కార్మికులకు గౌరవ జీవనం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సగం ధరకే చీర, దోవతి నినాదంతో ఆనాడు అన్న ఎన్టీఆర్ చేనేత రంగానికి ఊపిరిపోస్తే, నేడు సీఎం చంద్రబాబు నేతన్నలకు ఆర్థిక మేలు కలుగజేసేలా పథకాలు రూపొందిస్తున్నారు. పెన్షన్లు, నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ నిధులు, ముద్ర రుణాలు, 90 శాతం సబ్సిడీ ఆధునిక పరికరాలు అందజేత వంటి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పించేలా కూటమి ప్రభుత్వం పలు ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా మెగా టెక్స్ టైల్స్ పార్కులు, క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. గత నెల ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకంతో నేతన్న కుటుంబాలకు మరింత లబ్ధి కలుగుతోంది. మగ్గం నేతన్నలకు ఏడాదికి రూ.8,640లు, మరమగ్గం నేతన్నలకు రూ.21,600 లబ్ధి కలుగుతోంది. చేనేతలకు 365 రోజుల పాటు పని కల్పించడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యం దిశగా వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాం...ఉచిత విద్యుత్ తో నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించిన సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు చేనేతల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174